క్లుప్తంగా

ఆకతాయి చేష్టలతోనే ప్రమాదం

నెల్లూరు(బృందావనం) : కొందరు యువకుల ఆకతాయి చేష్టల వల్ల అగ్నిప్రమాదం చోటుచేసుకుని సుమారు రూ.20 వేల విలువైన పశుగ్రాసం దగ్ధమైందని, గోవులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని మూలాపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానం ఈఓ దాసరి చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఘటనా స్థలిని జిల్లా దేవదాయశాఖ అధికారి జె.శ్రీనివాసరావుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ఈఓ వివరించారు. దేవస్థానం సమీపంలో కొందరు ఆకతాయిలు బుధవారం రాత్రి బాణసంచా కాల్చడం వల్ల నిప్పురవ్వలు గోశాలలోని గదిలో పడిందన్నారు. దీనివల్ల వరి గడ్డి దగ్ధమైందని, తక్షణమే స్పందించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించి మంటలను అదుపు చేశామన్నారు. వెంటనే గోవులను అక్కడి నుంచి దేవస్థానం ప్రాంగణంలోకి తరలించామన్నారు. దీనిపై సమాచారం అందుకున్న ముత్తుకూరుకు చెందిన నలుగురు రైతులు గోశాలకు ఉచితంగా గడ్డిని అందజేస్తామంటూ ముందుకొచ్చారన్నారు. ప్రస్తుతం గోవులకు దాణా కొరత లేదన్నారు. గోశాలను పరిశుభ్రం చేశామని, పశుగ్రాసం నిల్వ ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్


టాలెంట్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులు

నెల్లూరు(టౌన్): స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో 4 ప్రభుత్వ పాఠశాలలు, 4 ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. వచ్చే నెల 7వ తేదీన ఈ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డా.రిషి, శీనునాయక్, విజయకుమార్, కృష్ణ, విద్యాచరణ్, రాము, మోహన్‌రెడ్డి, బాలకృష్ణ హాజరయ్యారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించండి


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరురూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ నేతాజీనగర్‌లో గురువారం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని లబ్ధి చేకూర్చారన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జిలు మేఘనాథ్‌సింగ్, ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటర్లు, స్థానికులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలో నూతనంగా మంజూరైన 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యుడు ఠాగూర్ రామసింగ్ గురువారం స్థల పరిశీలన చేశారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద డీఎంహెచ్‌ఓ కార్యాలయం పక్కన సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నవాలాకులతోటలోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు.

వైభవంగా అధ్యయనోత్సవాలు


కాళీయమర్దనుడి అలంకారంలో రంగనాథుడు

నెల్లూరు(బృందావనం): నగరంలోని వైష్ణవాలయాల్లో అధ్యయనోత్సవాలు శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రంగనాయకులపేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో గురువారం తల్పగిరి రంగనాథుడు కాళీయమర్దనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. మూలాపేటలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారు యోగనరసింహ అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపింది జగనన్నే

• ఘనంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): పేదల జీవితాల్లో వెలుగులు నింపింది జగనన్నే అని, ఏ ప్రాంతానికి వెళ్లినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలు ఎంతో ప్రేమాభిమానాలు చూపిస్తున్నారని నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ అన్నారు. గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ కోదండరామాపురంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి నగర ప్రజల తరపున ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోదండరామాపురంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రజలకు ఏమి అవసరమో ఆలోచించి ఇచ్చే ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని, అలాంటి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని భగత్‌సింగ్ కాలనీలో 53, 54 డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గురువారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి నగర ప్రజల తరపున ముఖ్యమంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ సఫియాబేగం, దేవరకొండ సుజాత, నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ జమీర్, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో..

నెల్లూరురూరల్: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దర్గామిట్టలోని విశ్వభారతి అంధుల పాఠశాలలో రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రూరల్ మండలంలోని కాకుపల్లి సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నేత కోసూరు కేశవులగౌడ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు శివసునీల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాగేశ్వరరావుగౌడ్, రమణయ్య, శేషు, మధు, వేణు, రణదీప్, సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు. ఒకటో డివిజన్‌లోని నారాయణరెడ్డిపేటలో కార్పొరేటర్ జానా నాగరాజు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, సుబ్బారావు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా లబ్ధిదారుకు ఇళ్ల పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో..

నెల్లూరు(లీగల్): వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి ఆర్.రోజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా న్యాయవాదులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రెడ్‌క్రాస్ సంస్థ ఆవరణలోని మానసిక దివ్యాంగ విద్యార్థులకు పౌష్టికాహారం, పండ్ల రసాల ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సిద్ధన సుబ్బారెడ్డి, ప్రత్యేక పీపీలు విజయకుమారి, దాట్ల రమణారెడ్డి, సీహెచ్ శ్రీధర్, కె.కనకాద్రి, కేఎల్ నారాయణ, సీనియర్ న్యాయవాదులు ధన్పాల్ రమేష్, దుర్గాప్రసాద్, విక్రమ్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మీప్రసాదరావు, విద్యాధర్‌రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, సాయికృష్ణారెడ్డి, బొమ్మ సతీష్‌రెడ్డి, కొండా రమేష్, సుజనకుమారి, మహేశ్వరి, పి.రమాదేవి, గోవర్ధన్‌రెడ్డి, శాఖ శావణ్‌కుమార్, సుధీర్, ఆనంద్, శివ, హర్షవర్ధన్, ప్రకాష్, ప్రతాప్ పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

నెల్లూరు(బారకాసు): నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ పొట్లూరి స్రవంతి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ మోబీనా, వైఎస్సార్‌సీపీ బీసీ నాయకురాలు పద్మజయాదవ్, జయవర్ధన్ తదితరులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు.

21వ డివిజన్‌లో..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు 21వ డివిజన్ పరిధిలోని ఉమ్మారెడ్డిగుంట, ఎన్‌జీఓ కాలనీల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మోయిళ్లగౌరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు, వృద్ధులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గోపాలరెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంగళరెడ్డి, పెంచలనర్సారెడ్డి, వెంకటరత్నం, రాజారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, సాయి, మాల్యాద్రి, సుబ్బారావు, రవి, కృష్ణారెడ్డి, బుజ్జన్న, సుబ్బారెడ్డి, రవి, వెంకయ్య, ప్రకాశ్, రంతుల్లా, రియాజ్, ఆలీ, స్థానికులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ కార్యాలయంలో..

నెల్లూరు(టౌన్): స్థానిక వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి మునీర్ జాన్, ఉపాధ్యక్షుడు వాసు, నాయకులు రఘురామిరెడ్డి, యానాదిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సురేష్, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతపేటలో ప్రత్యేక పూజలు

నెల్లూరు(బృందావనం): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్ కొణిదెల సుధీర్, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చందోలు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనివాసులు, రాఘవేంద్ర, రాధిక, నాని, హరీష్, వెంకటేష్, జావిద్, షబ్బీర్, రియాజ్, రవి, రజిని తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య ఆశ్రమంలో..

నెల్లూరురూరల్: నెల్లూరు రూరల్ పరిధిలోని 20వ డివిజన్‌లో ఉన్న వాత్సల్య ఆశ్రమంలో గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జిలు రావు శ్రీనివాసరావు, తాళ్లూరి సురేష్‌బాబు, నాయకులు భాస్కర్‌రెడ్డి, పద్మజాయాదవ్, నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు.

జగనన్న భవన్‌లో..

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని జేమ్స్‌గార్డెన్ వద్ద ఉన్న జగనన్న భవన్‌లో డిప్యూటీ మేయర్ పి.రూప్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మూలస్థానేశ్వర ఆలయం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాయకులు హాజీ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో..


నెల్లూరు 21వ డివిజన్ ఎన్‌జీఓ కాలనీలో..

మార్కెట్‌లో..

నెల్లూరు(సెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం నెల్లూరులోని కూరగాయల మార్కెట్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హరి, సురేష్, బాలపెరుమాల్, ముత్తు తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం నెల్లూరు నగరంలోని 53వ డివిజన్ వెంకటేశ్వరపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పేదలకు అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ సుజాత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో..

నెల్లూరు(బారకాసు): నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కె.వాసు మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.జోసఫ్, కార్యదర్శి రాజ్యలక్ష్మి ఇచ్చిన పిలుపు మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఇక నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును సచివాలయ ఉద్యోగుల వేడుకగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్లానింగ్ సెక్రటరీ వెంకట చరిత్‌కుమార్, అడ్మిన్ గంగరాజు, ఎడ్యుకేషన్ సెక్రటరీ సతీష్, మహిళా పోలీస్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు(దర్గామిట్ట): జగనన్న భవన్‌లో..


నెల్లూరు రూరల్: కాకుపల్లిలో..


నెల్లూరు రూరల్: నారాయణరెడ్డిపేటలో..


నెల్లూరు(లీగల్): కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొంటున్న న్యాయవాదులు


నెల్లూరు(టౌన్): వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా కార్యాలయంలో సంబరాలు


సంతపేట ఆంజనేయస్వామి దేవస్థానంలో..


వాత్సల్య ఆశ్రమంలో..


నెల్లూరు రూరల్: విశ్వభారతి అంధుల పాఠశాలలో..


నెల్లూరు(సెంట్రల్): పేదలకు పండ్లు, దుప్పట్ల పంపిణీ


53వ డివిజన్ వెంకటేశ్వరపురంలో..


నెల్లూరు(బారకాసు): సచివాలయ ఉద్యోగుల సంబరాలు

‘ఆడుదాం ఆంధ్రా’ ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ‘ఆడుదాం ఆంధ్రా’ టోర్నమెంట్ ఏర్పాట్లను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ పరిశీలించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ నెల 26వ తేదీ నుంచి జరగనున్న పోటీల్లో క్రీడాకారులు, వీక్షకులకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇండోర్, ఔట్‌డోర్ క్రీడల నిర్వహణకు అవసరమైన క్రీడా పరికరాలు, మైదానాల్లో ఏర్పాట్లు, స్టేడియం ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు, క్రీడాకారులకు అవసరమైన వసతులు, రవాణా, ఆహార పానీయాలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీఆర్‌డీఏ సాంబశివారెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టీపీఆర్‌ఓ ప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.


‘ఆడుదాం ఆంధ్రా’ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కమిషనర్ వికాస్‌మర్మత్

గుర్తింపు కార్డుల కొటేషన్‌లకు ఆహ్వానం

నెల్లూరు(వేదాయపాళెం): నాయీ బ్రాహ్మణ సంగీత విద్వాంసులకు బెల్టుతో కూడిన గుర్తింపు కార్డులు ముద్రించి ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి వై.వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 130 మంది నాయీ బ్రాహ్మణ సంగీత విద్వాంసులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్‌ల వారు మద్రాసు బస్టాండ్ సమీపంలోని బీసీ సంక్షేమ సాధికారిత కార్యాలయంలో తమ కొటేషన్లు అందజేయాలని తెలిపారు. వివరాలకు 9700068898 ఫోన్‌నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

చిరుధాన్యాలపై అవగాహన

నెల్లూరు(టౌన్): ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్–2023 సందర్భంగా స్థానిక మూలాపేటలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాల విద్యార్థులు మిల్లెట్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు – ప్రాధాన్యత, వాటిలోని పోషక విలువల గురించి విద్యార్థులకు వివరించారు. చిరుధాన్యాలను వినియోగించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గిరి, వృక్షశాస్త్ర విభాగం హెచ్‌ఓడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హుండీ చోరీ

నెల్లూరు(క్రైమ్) : మూలాపేట రాజాగారివీధిలోని ఉన్న అమ్మవారి ఆలయంలో గురువారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. ఆలయంలోని హుండీని అపహరించుకుని వెళ్లారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హుండీలో రూ.15 వేలకు పైగా నగదు ఉన్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

• రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(బృందావనం): క్రిస్మస్ పండగను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారని, ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నగరంలోని వీఆర్సీ మైదానంలో గురువారం ఐక్య సింహపురి క్రిస్మస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి సహకారంతో ఐక్య సింహపురి క్రిస్మస్ మహోత్సవం–2023ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రతి హృదయంలోకి ఏదో ఒక సందర్భంలో చేరుతాయన్నారు. ఐక్య ఆరాధనలు నిర్వహించేటప్పుడు అంతర్జాతీయ ప్రసంగీకుల బోధనలు వినడం ద్వారా మంచి జరుగుతుందన్నారు. ఏసీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం తన తండ్రి ఆనం వివేకానంద రెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం హర్షణీయమన్నారు. నెల్లూరు ప్రజలు పదవుల కంటే మనుషుల మధ్య ప్రేమను కోరుకుంటారని అన్నారు. అనంతరం అంతర్జాతీయ ప్రసంగీకులు బ్రదర్ శ్యామ్‌కిషోర్ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. ఐక్య సింహపురి క్రిస్మస్ కమిటీ కన్వీనర్ బర్నాబాస్ మాట్లాడుతూ క్రీస్తు సందేశాన్నందించే ఐక్య సింహపురి క్రిస్మస్ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కరుణామయుడి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ సందర్భంగా 10 అడుగుల శాంతాక్లజ్ సందడి చేశారు. ఆర్సీఎం ఫాదర్ జోసఫ్‌థామస్, రెవ. బి.డేవిడ్‌దయాసాగర్, రెవ.రాజశేఖర్ దాసరి, డాక్టర్ ఉషాకిరణ్‌రాయ్, ఉరందూరు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీ ఎంపిక

నెల్లూరు(టౌన్): ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 45వ మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో మహాసభల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి అనేక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని 16 మందితో ఎంపిక చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడిగా వెన్ను నరేంద్ర, కార్యదర్శిగా శ్రీహర్ష, ఉపాధ్యక్షుడిగా బాలాజీసంతోష్, సహాయ కార్యదర్శులుగా చరణ్, కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్, మనోజ్, సుమన్, చక్రి, కిరణ్, బాషా, అజేయ్ తదితరులు నియమితులయ్యారు.

విద్యుత్ రెవెన్యూ కార్యాలయం తనిఖీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని నెల్లూరు టౌన్–2 విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజధర్మజ్ఞాని గురువారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.


మాట్లాడుతున్న ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజధర్మజ్ఞాని

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేషాద్రి బాలచంద్ర, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.